ఉప్పలవాయి రథోత్సవంలో అపశృతి

- వైర్‌లు సరిచేస్తుండగా ప్రమాదవశాత్తు కింద పడ్డ వ్యక్తి.. ఆస్పత్రికి తరలింపు

నవతెలంగాణ-రామారెడ్డి

మండలంలో ఉప్పలవాయిలో శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని శనివారం నిర్వహించిన స్వామివారి రథోత్సవంలో అపశృతి చోటుచేసుకుంది. రథాన్ని ఊరేగిస్తుండగా.. రథంపై ఉన్న విద్యుత్ తీగలను తొలగిస్తున్న గ్రామానికి చెందిన సాకలి గిరిబాబు ప్రమాదవశాత్తు కింద పడటంతో చికిత్స నిమిత్తం కామారెడ్డి ఆస్పత్రికి తరలించారు. మెరుగైన చికిత్స నిమిత్తం హైదరాబాద్‌కు తరలించినట్లు గ్రామస్తులు తెలిపారు.

అనుదినం జనస్వరం
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నిజామాబాద్-కామారెడ్డి

ఆదివారం 19 ఫిబ్రవరి 2023

మున్సిపల్ చైర్మన్‌కు సన్మానం



నవతెలంగాణ-ఎల్లారెడ్డి

ఎల్లారెడ్డి పట్టణ మున్సిపల్ చైర్మన్ కుడుముల సత్యనారాయణకు ఎంపిపి, బిఆర్ఎస్ పార్టీ నాయకులు శనివారం శాలువకప్పి సన్మానించారు. నాగారెడ్డిపేట మండలం లోని తాండూర్ గ్రామంలో శనివారం శివరాత్రి పండుగ సందర్భంగా త్రిలింగేశ్వర రామాలయాన్ని మున్సిపల్ చైర్మన్ దర్శించుకున్నారు. అనంతరం త్రిలింగేశ్వర ఆలయ క్యాలెండర్‌ను మహాశివరాత్రి పర్వదిన సందర్భంగా ఆలయ కమిటీ కోరిక మేరకు ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఎంపీపీ రాజుదాస్, సుభాష్ రెడ్డి దత్తు, శ్రీను, శివ, టీఆర్ఎస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

శివనామస్మరణ..

- సందర్శకులతో కిటకిటలాడిన శైవ క్షేత్రాలు
- శివరాత్రి పురస్కరించుకొని ప్రత్యేక పూజలు



నీలకంఠేశ్వరాలయంలో బారులు తీరిన సందర్శకులు



గర్భగుడిలో శివలింగానికి అభిషేకం

నవతెలంగాణ-నిజామాబాద్‌సిటీ/కంఠేశ్వర్

శివరాత్రి పురస్కరించుకొని ఆలయాలు శివ నామస్మరణతో మారుమ్రోగాయి. సందర్శకుల తాకిడితో శైవ క్షేత్రాలు కిటకిటలాడాయి. కాగా ఎలాంటి ఇక్కట్లు రాకుండా ఆయా ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాట్లు చేపట్టారు. శివలింగాన్ని దర్శించుకొని, అభిషేకం చేస్తూ ప్రత్యేక పూజలు చేశారు.

నిజామాబాద్ నగరంలోని ప్రసిద్ధిగాంచిన నీలకంఠేశ్వర ఆలయం, శంభున గుడి సందర్శ కుల తాకిడితో కిక్కిరిసాయి. ఉదయం నుంచే పెద్దఎత్తున సందర్శకులు దర్శనం కోసం ఆలయాలకు చేరుకున్నారు. కాగా ఆలయ కమిటీల ఆధ్వర్యంలో ఏర్పాట్లు చేశారు. బారీకేడ్‌లు ఏర్పాటు చేసి వరుస క్రమంలో సందర్శకులను లోపలికి అనుమతించారు.

పోలీసుల బందోబస్తు

సీపీ నాగరాజు నేతృత్వంలో జిల్లా వ్యాప్తంగా శనివారం భారీ బందోబస్తు నిర్వహించారు. మహాశివరాత్రి పండగను పురస్కరించుకొని నిజామాబాద్ ఆర్మూర్ బోధన్ సబ్ డివిజన్ పరిధిలోని అన్ని ఆలయాల వద్ద పెద్ద ఎత్తున బందోబస్తును ఏర్పాటు చేసి ఎక్కడికక్కడ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా పర్యవేక్షణ చేపట్టారు.





పసుపు రైతును ఆదుకోని ఈ-నామ్

Uttam Fasal Uttam Enaam

- అగ్గువ సగ్గువకు కొనుగోళ్లు
- మార్కెట్ మాయాజాలంతో రైతు కుదేలు
- ధర పతనంపై నోరెత్తని నేతలు

నవతెలంగాణ-నిజామాబాద్ ప్రాంతీయ ప్రతినిధి

వీక్లి రౌండప్



మార్కెట్‌యార్డులో పసుపు రైతులతో మాట్లాడుతున్న ఏఐకేఎస్ నాయకులు

నేషనల్ అగ్రికల్చరల్ మార్కెటింగ్(ఈ-నామ్) పథకం జిల్లాలోని పసుపు రైతులను ఆదుకోవడం లేదు. ఈ-నామ్‌తో వ్యవసాయ మార్కెట్‌లు ఆన్‌లైన్ ద్వారా అనుసంధానం చేయడం వల్ల దేశంలో రైతులు ఎక్కడైనా తమ ఉత్పత్తులను ఉత్తమ ధరకు అమ్ముకోవచ్చని కేంద్రంలోని పెద్దలు గతంలో ప్రకటించారు. కానీ క్షేత్రస్థాయిలో అది అమలు జరగడం లేదు. ఉదాహరణకు నిజామాబాద్ వ్యవసాయ మార్కెట్‌లో పసుపు రైతులు ఎదుర్కొంటున్న గడ్డు పరిస్థితి ఇందుకు నిదర్శనం. గతేడాది కంటే క్వింటాకు మూడు నుంచి నాలుగు వేలు రైతులు నష్టపోతున్నారు. విచిత్రమేమిటంటే పసుపు క్వింటాకు రూ.10 వేలు పలికిన సమయంలో 'ఇది మా వల్లే' అని జబ్బలు జరుచుకున్న నేతలు ప్రస్తుతం ధర పడిపోతే మాటెత్తకపోవడం విచిత్రం.

నిజామాబాద్ జిల్లా వ్యవసాయ మార్కెట్‌కు పసుపు పోటెత్తుతోంది. ఈ నెల 15వ తేదీన అత్యధికంగా ఒక్క రోజే 10వేల క్వింటాళ్ల పసుపు వచ్చి చేరింది. అయితే పసుపు సీజన్ కావడంతో ధర అమాంతం తగ్గించారు. కనిష్టంగా రూ.4 వేలు గరిష్టంగా కేవలం రూ.6 వేలు మాత్రమే పలుకుతోంది. వ్యయ ప్రయాసలకు ఓర్చి మార్కెట్‌కు పంట తీసుకొచ్చిన రైతులు.. దిక్కుతోచని పరిస్థితుల్లో వ్యాపారులు ఏ ధర అంటే ఆ ధరకు అమ్ముకోవాల్సిన పరిస్థితి నెలకొంది.

ఈ-నామ్‌తో ప్రయోజనమేది?

నిజామాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ మొదటి దశలోనే ఈ-నామ్‌కు ఎంపికయ్యింది. ఈ-నామ్ వల్ల రైతులకు ఎక్కువ మార్కెట్ సదుపాయాలు కలుగుతాయని ఈ పథకం ప్రారంభంలో కేంద్ర సర్కారు ప్రకటించింది. రైతులే వ్యాపారులను ఎంపిక చేసుకోవచ్చని, ఒక వ్యాపారి రైతు కోరుకునే ధర ఇవ్వకపోతే మరో వ్యాపారికి అమ్ముకోవచ్చని ప్రకటించారు. ఈ విధంగా ఈ-నామ్‌తో రైతులు తమ పంటలను దేశంలో ఏ మూలకైనా అమ్ముకోవచ్చని ప్రకటించారు. కానీ వాస్తవంగా అందుకు విరుద్ధంగా జరుగుతోంది. ఉదాహరణకు పసుపు పంటను తీసుకుంటే జిల్లాలో గతంలో ఉన్న వ్యాపారులే పంటను కొనుగోలు చేస్తున్నారు తప్ప కొత్తగా ఇతర రాష్ట్రాల నుంచి వ్యాపారులు కొన్నది లేదు. పైగా ఈ-నామ్‌తో రైతులకు కాకుండా వ్యాపారులకు ఎక్కువ లాభం జరుగుతోంది. వ్యాపారులు సిండికేట్‌గా మారి అందరూ తక్కువ ధర ప్రకటిస్తుండటంతో రైతులకు మరో దారి లభించక.. తక్కువకే అమ్ముకుంటున్నారు. ప్రస్తుతం జిల్లాలో ఒక రోజు అత్యధికంగా ధర రూ.6666 పలికితే కేవలం అది ఒకరిద్దరికి మాత్రమే పలుకుతోంది. మెజార్టీ రైతులకు రూ.4000-రూ.4500 మాత్రమే దక్కుతోంది.

నోరెత్తని బీజేపీ నేతలు..

పసుపు ధర గతంలో ఎక్కువ ధర పలికిన సమయంలో 'అది మా ఖ్యాతి' అంటూ మార్కెట్ యార్డులో ప్రచారార్భాటం నిర్వహించిన కమలనాథులు ఈ యేడాది కనీసం మాటెత్తడం లేదు. 'దిగుమతులు తగ్గించి ఎగుమతులను పెంచడం వల్ల దేశీయ మార్కెట్‌లో డిమాండ్ పెరిగి ధర పెరిగిందని గతంలో ప్రచారం చేశారు. మరి ఈ యేడాది ధర తగ్గితే మాత్రం ఈ విషయంపై నోరెత్తడం లేదు.

వికలాంగులకు స్వయం ఉపాధికి దరఖాస్తుల ఆహ్వానం

నవతెలంగాణ-మద్నూర్

వికలాంగులకు స్వయం ఉపాధి కోసం జిల్లా వికలాంగుల శాఖ ఆధ్వర్యంలో దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్టు ఎంపీడీవో శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. 2022-23 ఆర్థిక సంవత్సరానికి స్వయం ఉపాధికి జిల్లా వ్యాప్తంగా 28 యూనిట్లు ఉన్నట్టు తెలిపారు. వీటిలో 25 యూనిట్లు 50వేల రూపాయల చొప్పున బ్యాంకు లింకేజీ లేకుండా రుణ సదుపాయం ఉంటుందని, మూడు యూనిట్లు బ్యాంకు లింకేజీ ద్వారా పొందే అవకాశం ఉన్నవాటికి మండలంలో గల దివ్యాంగులు స్వయం జీవనోపాధి కోసం ఆన్‌లైన్‌లో ఈ నెల చివరిలోగా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. మండలంలో గల దివ్యాంగులు ఈ అవకాశాలను సద్వినియోగం పంచుకోవాలని సూచించారు. గతంలో దరఖాస్తు చేసుకున్న వారు, రుణాలు అందని వారు సైతం మళ్లీ దరఖాస్తు చేసుకోవచ్చని పేర్కొన్నారు.

కుక్కల దాడిలో 10 గొర్రె పిల్లల మృత్యువాత



ఆర్థికసాయం అందజేస్తున్న కాంగ్రెస్ నాయకులు

నవతెలంగాణ-రామారెడ్డి

గొర్రె పిల్లలపై కుక్కలు దాడి చేసిన ఘటన మండలంలోని రెడ్డిపేట్‌లో శనివారం చోటుచేసుకుంది. బాధితుల వివరాల ప్రకారం.. రెడ్డిపేటకు చెందిన మాదం నారాయణ ఇంటి వద్ద గొర్రె పిల్లలు ఉండగా, మధ్యాహ్నం కుక్కలు గొర్రె పిల్లలపై దాడి చేయగా పది గొర్రె పిల్లలు మృతి చెందినట్లు బాధితులు ఆవేదన వ్యక్తం చేశారు. వివరాలను తెలుసుకున్న కాంగ్రెస్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ మద్దికుంట నరస గౌడ్, సంఘటన స్థలాన్ని పరిశీలించి, బాధిత కుటుంబానికి రూ, 3000 ఆర్థిక సహాయాన్ని అందజేశారు. బాధితుడిని ప్రభుత్వం ఆదుకోని ఆర్థిక సాయం అందజేయాలని స్థానికులు కోరుతున్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కుమ్మరి శంకర్, నరసింహులు, మహేష్ పాల్గొన్నారు.

నూతన జాతీయ విద్యా విధానం అమలయితే
దేశానికి పెను ప్రమాదం



ముఖ్య అతిథులకు మెమోంటోలు అందజేస్తున్న ఎస్ఎఫ్ఐ నాయకులు

- దానికి వ్యతిరేకంగా విద్యార్థులు ఐక్యంగా ఉద్యమించాలి
- ఉస్మానియా యూనివర్సిటీ ప్రొఫెసర్ ఆమంచి నాగేశ్వర్ పిలుపు
- టీయూలో ఎస్ఎఫ్ఐ బహిరంగ సభ

నవతెలంగాణ-డిచ్‌పల్లి

కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన నూతన జాతీయ విద్యా విధానం అమలైతే దేశానికి పెను ప్రమాదం పొంచి ఉందని ఈ విద్యా విధానతో విద్యనూ ప్రైవేటీకరణకు, కార్పోరేటీకరణనూ, ప్రోత్సహించేలా ఉందని దానిని వ్యతిరేకంగా యూనివర్సిటీ విద్యార్థులంతా ఐక్యంగా ఉద్యమించాలని ఉస్మానియా యూనివర్సిటీ ప్రొఫెసర్ ఆమంచి నాగేశ్వర్ పిలుపునిచ్చారు. అందరికీ విద్య అందే వరకు ఎస్ఎఫ్ఐ పోరాడాలని అన్నారు. భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) తెలంగాణ యూనివర్సిటీ కమిటీ 4వ మహాసభ సందర్భంగా నిర్వహించిన బహిరంగ సభకు ముఖ్య అతిథిగా ఉస్మానియా యూనివర్సిటీ ప్రొఫెసర్ డాక్టర్ ఆమంచి నాగేశ్వర్ రావు హాజరై మాట్లాడారు. కేంద్రం ఫెలోషిప్ లనూ పెంచి పరిశోధనలను యూనివర్సిటీలలో పెంపొందించాలని, వృత్తి విద్యా కోర్సులతో విద్యార్థులకు ఎంత వరకు ఉపయోగపడుతాయని అయన ప్రశ్నించారు.

ఎస్ఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు తాటికొండ రవి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం పేరుతో ఏర్పడిన తెలంగాణ యూనివర్సిటీ.. నిధులు లేక అభివృద్ధికి ఆమడ దూరంలో ఉందన్నారు. తెలంగాణ యూనివర్సిటీ అభివృద్ధి కోసం ప్రభుత్వం ప్రత్యేక కార్యాచరణ రూపొందించాలని పేర్కొన్నారు. కెసిఆర్ ప్రభుత్వం తెలంగాణ యూనివర్సిటీకి ఇచ్చిన మాటను ప్రభుత్వం నిలబెట్టుకోవాలని కోరారు. ఎస్ఎఫ్ఐకు ఎన్నికైన నూతన కమిటీ భవిష్యత్తు ఉద్యమాలతో పాటు గ్రూప్-4 పరీక్షలు నిర్వించనున్నట్లు పేర్కొన్నారు. ఆటలలో గెలుపొందిన విద్యార్థులకు ప్రైజ్ లతో పాటు గా ప్రైజ్ మనీ అందించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మాజీ జిల్లా కార్యదర్శి రమేష్ బాబు, ఎకనామిక్స్ ప్రొఫెసర్ దత్తహరీ, ఎస్ఎఫ్ఐ నిజామాబాద్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు రాచకొండ విఘ్నేష్, బొడ అనిల్, యూనివర్సిటీ నూతన అధ్యక్ష, కార్యదర్శులు లవిషెట్టి ప్రసాద్, కోమిర శ్రీశైలం, ఉపాధ్యక్షులు, సంధ్య రెడ్డి, వెంకటేష్, సాయి ప్రసాద్, సహాయ కార్యదర్శులు శ్రీకాంత్,నాయకులు చిత్రు, చరణ్, అనిల్ నంద తదితర నాయకులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ప్రొఫెసర్.. హాజరైన విద్యార్థులు

పండుగ వేళ.. పండ్లకు గిరాకీ



లింగంపేట్‌లో పండ్లు కొనుగోలు చేస్తున్న స్థానికులు

నవతెలంగాణ-లింగంపేట్/సదాశివనగర్

శివరాత్రి.. ఉపవాస దీక్షలకు ప్రసిద్ధి. ఉపవాస దీక్షలు చేపట్టిన వారు సాయంత్రం వేళ.. పండ్లను భుజిస్తారు. ఈ నేపథ్యంలో పండ్లకు గిరాకీ పెరిగింది. మండల కేంద్రాల్లోని ప్రధాన చౌరస్తాల వద్ద దుకాణాలు వెలిశాయి. కాగా ధరలు సైతం అమాంతంగా పెరిగినట్టు కొనుగోలు దారులు తెలిపారు. సాధారణ రోజులకంటే శివరాత్రి రోజు పండ్లకు డిమాండ్ నెలకొనడంతో దీన్ని అదునుగా చేసుకొని వ్యాపారులు ధరలను అమాంతంగా పెంచేశారు. దీంతో నిరుపేదలు, మధ్యతరగతి వారు పండ్లు కొనలేని పరిస్థితి నెలకొంది. అరటి పండ్లతో 60 నుంచి 70 పలకగా, అంగూర్ పండ్లు ఒక కిలో రూ.80, దానిమ్మ కిలో 150, సపోటా కిలో 80, రత్నపురి గడ్డలు కిలో 60, వాటర్ మిలాన్ కిలో 15 నుంచి 20 రూపాయలు పలికింది. అనవాయితీ ప్రకారం కొనుగోలు చేపట్టడంతో మార్కెట్‌లు కిటకిటలాడాయి.



పద్మాజివాడి ఎక్స్ రోడ్‌లో..

ఎమ్మెల్యే హత్యకు కుట్రపై కలకలం

- ఆర్మూర్ ఎమ్మెల్యేపై రెండోసారి హత్యకు కుట్ర..?
- నిందితురాలిని అదుపులోకి తీసుకున్నట్టు తెలిపిన పోలీసులు

నవతెలంగాణ-ఆర్మూర్

బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు, ఆర్మూర్ ఎమ్మెల్యే ఆశన్న గారి జీవన్‌రెడ్డిపై రెండవసారి హత్యకు కుట్ర పన్నిన ఉదాంతం జిల్లా కేంద్రంతో పాటు నియోజకవర్గంలో తీవ్ర కలవరం రేపింది. జిల్లా కేంద్రంలోని కంఠేశ్వర్ హౌసింగ్ బోర్డ్ కాలనీలో బొంత సుగుణ ఇంట్లో నిల్వచేసిన జిలెటిన్ స్టిక్స్, డీటోనేటర్లు శుక్రవారం రాత్రి రూరల్ పోలీసులు స్వాధీనం చేసుకొని ఆమెను అదుపులోకి తీసుకున్నారు. జిల్లా కేంద్రంలోని మాక్లూర్ మండలంలోని కల్లెడ గ్రామానికి చెందిన సర్పంచ్ ప్రసాద్‌గౌడ్ గతేడాది ఆగస్టు 1వ తేదీ సోమవారం రాత్రి హైదరాబాదులోని ఎమ్మెల్యే జీవన్‌రెడ్డి ఇంట్లోకి కత్తి, పిస్తోలుతో చొరబడగా, సెక్యూరిటీ గార్డులు అదుపులోకి తీసుకొని పోలీసులకు అప్పగించిన విషయం విధితమే. ప్రసాద్ గౌడ్ ప్రస్తుతం రిమాండ్ ఖైదీగా జైలులో ఉన్నారు. ప్రస్తుతం సుగుణను పోలీసులు అరెస్ట్ చేశారు.

రాజకీయ విభేదాలతోనే

ఎమ్మెల్యే జీవన్ రెడ్డికి సర్పంచ్ ప్రసాద్‌గౌడ్ కు గతంలో నుండి రాజకీయ విభేదాలు ఉన్నట్లు తెలిసింది. ప్రసాద్ గౌడ్ గతంలో మాక్లూర్ బిజెపి మండల అధ్యక్షునిగా కొనసాగారు. సర్పంచ్ ఎన్నికలలో కల్లెడకు మహిళా రిజర్వేషన్ రావడంతో భార్య లావణ్యను బరిలోకి నిలిపారు. గెలుపొందిన తర్వాత గ్రామంలో చేపట్టిన అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే బిల్లులు రాకుండా అడ్డుపడుతున్నట్లుగా భావించిన సర్పంచ్ బిజెపిని వీడి బిఆర్ఎస్‌లో చేరాడు. పార్టీలో చేరిన తర్వాత కూడా ప్రాధాన్యత దక్కలేదని పార్టీకి చెందిన కొందరు ఈయనపై వ్యతిరేకంగా చెప్పడంతో ఎమ్మెల్యే దూరం పెట్టినట్లు అప్పట్లో నాయకుల్లో తీవ్రమైన చర్చ కొనసాగింది. మాక్లూర్‌లో జడ్పీ చైర్మన్ దాదన్నగారి విట్టల్ రావు సన్మాన కార్యక్రమంలో సర్పంచ్ ఏర్పాటుచేసిన ఫ్లెక్సీలో ఎమ్మెల్యే ఫోటో లేకపోవడంతో వివాదం మరింత ముదిరినట్టయింది. చిలికి చిలికి గాలి వానలా ఇద్దరి మధ్య విభేదాలు మరింత పెరిగినట్టు స్థానిక నాయకులు పేర్కొంటున్నారు. సర్పంచ్ ఎమ్మెల్యే పై సోషల్ మీడియాలో చేసిన పోస్టు తీవ్ర వివాదం రేపింది.



2021 లో నిధులు దుర్వినియోగం చేస్తున్నాడని..

కల్లెడ సర్పంచ్ లావణ్య పంచాయతీ నిధులు దుర్వినియోగం చేస్తున్నారని ఆ గ్రామ ఉప సర్పంచ్ వార్డు, సభ్యులు కలిసి 21 ఆగస్టు 8న డిఎల్‌పిఓకు ఫిర్యాదు చేశారు. విచారణ అనంతరం రూ. 6 లక్షల నిధులకు సంబంధించి బిల్లులు పెట్టలేదని గత సంవత్సరం ఫిబ్రవరి 1న కలెక్టర్ సర్పంచును ఆరు నెలల పాటు సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. దీంతో సస్పెన్షన్ ఎత్తివేయాలని ఎమ్మెల్యేను ప్రసాద్ గౌడ్, సర్పంచ్ లావణ్య కోరుతూ వచ్చారు. ఏప్రిల్ 29న సస్పెన్షన్ విషయంలో ప్రసాద్ గౌడ్‌కు మాక్లూర్ స్పెషల్ ఆఫీసర్ శ్రీనివాస్‌తో వివాదం జరిగింది. కాగా సొంత డబ్బులు పెట్టి అభివృద్ధి పనులు చేయించినామని, బిల్లులు రావాలని సర్పంచ్ లావణ్య అప్పట్లో పత్రికాముఖంగా తెలిపినారు. ఈ నేపథ్యంలో ఎమ్మెల్యేపై మరోసారి హత్యకు కుట్ర పన్నినట్టు పోలీసులు తెలపడంపై చర్చనీయాంశంగా మారింది.

కిక్కిరిసిన దక్షిణ కాశీ

నవతెలంగాణ-భిక్కనూర్

మండల కేంద్రంలోని దక్షిణ కాశీ శ్రీ సిద్ధరామేశ్వర ఆలయంలో మహాశివరాత్రి సందర్భంగా శివనామ స్మరణతో మార్మోగింది. ఆలయాన్ని దర్శించుకునేందుకు మండలం నుండే కాకుండా, వివిధ ప్రాంతాల నుండి భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా ఆలయ పునర్నిర్మాణ కమిటీ సభ్యులు, దేవాదాయ శాఖ అధికారులు, పోలీసులు అన్ని ఏర్పాట్లు నిర్వహించారు. ఉదయం తెల్లవారుజాము నుండి రాత్రి వరకు భక్తులతో దక్షిణ కాశీ ఆలయం కిటకిటలాడింది.



క్యూలైన్‌లో బారులు తీరిన సందర్శకులు

దర్శించుకున్న మాజీ మంత్రి షబ్బీర్అలీ

మండల కేంద్రంలోని దక్షిణ కాశీ శ్రీ సిద్ధ రామేశ్వర ఆలయాన్ని శనివారం మాజీ మంత్రి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మహమ్మద్ షబ్బీర్ అలీ మహాశివరాత్రి సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. షబ్బీర్ అలీ వెంట డిసిసిబి మాజీ చైర్మన్ ఎడ్ల రాజిరెడ్డి, డిసిసి ఉపాధ్యక్షుడు మద్ది చంద్రకాంత్ రెడ్డి, సీనియర్ నాయకులు బల్యాల సుదర్శన్, దయాకర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



వేడుకల్లో పాల్గొన్న షబ్బీర్అలీ

ఆలయ అభివృద్ధికి భక్తుల విరాళం

మండల కేంద్రంలోని దక్షిణ కాశీ శ్రీ సిద్ధ రామేశ్వర ఆలయ అభివృద్ధికి జంగంపల్లి గ్రామానికి చెందిన చెట్కురి జ్యోతి శివరాజు 10,116 రూపాయల విరాళాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ పునర్నిర్మాణ కమిటీ చైర్మన్ అందె మహేందర్ రెడ్డి శివరాజును శాలువాతో సత్కరించి స్వామి వారి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆత్మ కమిటీ చైర్మన్ నర్సింహారెడ్డి, ఏఎంసీ చైర్మన్ భగవంతు రెడ్డి, బీఆర్ఎస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్, నాయకులు ప్రభాకర్, ఆలయ పునర్ నిర్మాణ కమిటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

20 నుంచి టీఎన్జీవో క్రీడలు

- సెర్ప్ జేఏసీ నాయకులు

నవతెలంగాణ-జక్రాన్‌పల్లి

ఈ నెల 20 నుంచి 25 వరకు ఎంప్లాయిస్ జేఏసీ జిల్లా చైర్మన్ అలుక కిషన్ అధ్యక్షతన 'టీఎన్జీవో క్రీడలు' నిర్వహిస్తున్నందున, సెర్ప్ ఐకేపీ-డీఆర్డీఏ శాఖ నుంచి క్రీడాకారులు పేర్లు నమోదు చేసుకోవాలని జిల్లా సెర్ప్ జేఏసీ అధ్యక్షులు బత్తుల మాణిక్యం, సెర్ప్ జేఏసీ కో కన్వీనర్ రవి శనివారం తెలిపారు. క్రికెట్, వాలీబాల్, కబడ్డీ, టగ్ ఆ ఫర్, క్యారం, చెస్, షటిల్, టెలికాయిట్, తదితర క్రీడల సంబంధించి పురుష, మహిళల విభాగాల్లో క్రీడాకారుల వివరాలను తేదీ 18 శనివారం సాయంత్రం 5గంటల వరకు సరోజ ఐబీ ఏపీఎం సహాయ కార్యదర్శి (8790990148) తిరునగరి గిరీష్‌కుమార్, సీసీ జేఏసీ కోశాధికారికి (8790990268) సకాలంలో అందజేసి క్రీడలు సజావుగా నిర్వహించేందుకు సహకరించాలని కోరారు.

రైలులో నుంచి జారిపడి ఒకరి మృతి



నవతెలంగాణ-నవీపేట్

మండల కేంద్రంలోని రైల్వేస్టేషన్ సమీపంలో రైలు కిందపడి ఒకరు మృతి చెందినట్టు రైల్వే కానిస్టేబుల్ మహబూబ్ శనివారం తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం.. మహారాష్ట్ర నాయగాం గ్రామానికి చెందిన రుక్మాజీ మోహన్ (34) గత కొంతకాలంగా నిజామాబాద్‌లో కూలీ పని చేస్తూ జీవనం సాగిస్తున్నాడు. శుక్రవారం రాత్రి గుర్తు తెలియని రైలులో ఇంటికి వెళ్తుండగా ప్రమాదవశాత్తు రైలు నుంచి జారిపడి మృతి చెంది ఉండవచ్చని తెలిపారు. పంచనామా నిర్వహించి కేసు నమోదు చేసినట్టు ఆయన పేర్కొన్నారు.

ఘనంగా శివరాత్రి వేడుకలు

కిటకిటలాడిన శివాలయాలు

నవతెలంగాణ-విలేకరుల బృందం

మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని శనివారం జిల్లాలోని పలు గ్రామాల్లో శివాలయాల్లో ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక అభిషేకాలు చేపట్టారు.

నవీపేట్ : మండలంలోని నాళేశ్వర్ గ్రామ శ్రీ రాజరాజేశ్వర ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తిశ్రద్ధలతో ఉపవాస దీక్షలతో శివ నామస్మరణ చేశారు. సొసైటీ చైర్మన్ మగ్గరి హన్మాన్లు కుటుంబ సభ్యులతో కలిసి కోడె దూడలతో మొక్కులు తీర్చుకున్నారు. ఆదివారం ప్రత్యేక కార్యక్రమాలతో పాటు అన్నదాన కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు.

ఎమ్మెల్యే దంపతుల పూజలు..

కంఠేశ్వర్ : మహా శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని బంజారాహిల్స్ శివాలయంలో నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే గణేష్ దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు.

నగర మేయర్ దంపతుల పూజలు..

నిజామాబాదులో మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా నగరంలోని ప్రాచీన ఆలయాల్లో స్వయంభు శంబూ లింగేశ్వర ఆలయం, నీలకంఠేశ్వరాలయం, నంది గుట్ట శివాలయంలో ప్రత్యేక పూజలు నిజామాబాద్ నగర మేయర్ దండు నీతూ కిరణ్ శేఖర్ దంపతులు వారి కుటుంబ సభ్యులు పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా నిజామాబాద్ నగర మేయర్ దండు నీతూ కిరణ్ శేఖర్ మాట్లాడుతూ.. నిజామాబాద్ జిల్లా ప్రజలకు శివరాత్రి శుభాకాంక్షలు తెలిపారు.

నూడా చైర్మన్ దంపతుల పూజలు.. పాటో

మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని కుర్నాపల్లిలో శివాలయంలో నూడా చైర్మన్ ప్రభాకర్‌రెడ్డి దంపతులు అభిషేకం, ప్రత్యేక పూజలు నిర్వహించారు.

శివాలయాలను దర్శించుకున్న బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు..

మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని నిజామాబాద్ నియోజకవర్గంలోని ప్రతి శివాలయాన్ని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ధన్‌పాల్ సూర్యనారాయణ గుప్త దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆయన వెంట బీజేపీ కార్పొరేటర్లు, నాయకులు కార్యకర్తలు తదితరులున్నారు.

బోధన్ : మహా శివరాత్రి పర్వదినం సందర్భంగా బోధన్, సాలూర మండలాల్లో శివాలయాలు 'ఓం నమ్మశివాయ' నామస్మరణతో మారుమోగాయి. ఉదయం నుంచే భక్తులు ఆలయాలకు దర్శనం కోసం తరలిరావడంతో శివాలయాలు భక్తులతో కిటకిటలాడాయి. బోధన్ పట్టణంలోని పురాతన ఏకచక్రేశ్వర శివాలయంలో దర్శనం కోసం భక్తులు బారులు తీరారు. బారికేడ్లు ఏర్పాటు చేసి సాధారణ భక్తులకు దర్శనం కల్పించారు. ప్రత్యేక దర్శనం, అభిషేకం కోసం 300ల టిక్కెట్టుపై భక్తులకు అవకాశం కల్పించారు. మున్సిపల్ చైర్మెన్ పద్మావతి, శరత్‌రెడ్డి, ఆర్డీఓ రాజేశ్వర్, పట్టణ ప్రముఖులు, అధికారులు, ప్రజాప్రతినిధులు పండుగ సందర్భంగా దర్శించుకున్నారు.

జాతర సందడి..

బోధన్ పట్టణంలో పురాతన శివాలయం కావడంతో భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చారు. ఆలయ ప్రాంగణంలో జాతర ఏర్పాటు చేశారు. రకరకాల దుకాణాలు వెలియడంతో భక్తుల రద్దీ రాత్రి వరకు కొనసాగింది. శివరాత్రి సందర్భంగా ఉపవాసం పాటించే భక్తుల సౌకర్యార్థం ఎమ్మెల్యే షకీల్ ఆమేర్ సతీమణి ఆయేషా ఫాతిమా ఆధ్వర్యంలో నాగన్‌పల్లి మధు భక్తులకు పండ్లు పంపిణీ చేశారు. జూనియర్ కళాశాల ప్రాంగణంలో శివరాత్రి పండుగ సందర్భంగా ఆయుత చండీయాగం నిర్వహించారు. అఖండ దీపారాధన, యాలాల ప్రవేశం, చూడీదార్, శివార్లలో కల్యాణం నిర్వహించి అనంతరం సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. జాతర సందర్భంగా కార్యక్రమంలో ఎలాంటి ఇబ్బందులు జరగకుండా పోలీసు బందోబస్తు నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ చైర్మెన్ బీర్కూర్ బుజ్జి, ధర్మకర్తలు పాల్గొన్నారు.

సాటాపూర్ శివాలయంలో ప్రత్యేక పూజలు..

రెంజల్ : మండలంలోని సాటాపూర్ గ్రామంలోని శివాలయంలో శివరాత్రి పండుగను పురస్కరించుకొని శివలింగానికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉపవాస దీక్ష చేపట్టిన వారు ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. మండలంలోని రెంజల్, కూనేపల్లి, సాటాపూర్, నీలా గ్రామాలలోని శివాలయాలలో భక్తులు ప్రత్యేక పూజలను నిర్వహించారు.

ధర్పల్లి : శివరాత్రి సందర్భంగా మండలంలోని ఆయా ఆలయాల్లో భక్తుల సందడి సంతరించుకుంది. మండలంలోని చల్లగర్గ, ధర్పల్లి శివాలయాల్లో జాతర మహోత్సవం అంగరంగ వైభవంగా సాగింది. ఆదివారం చేపట్టే అన్నదానానికి అన్ని ఏర్పాట్లు చేశారు. అలాగే మండల కేంద్రంలోని శివాలయం కమిటీ సభ్యులు శివరాత్రి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు.

వేములవాడ రాజరాజేశ్వర స్వామిని దర్శించుకున్న ఎంపీపీ కుటుంబం..

జక్రాన్‌పల్లి : వేములవాడ రాజరాజేశ్వర స్వామిని జక్రాన్‌పల్లి ఎంపీపీ కుంచాల విమల రాజు కుటుంబం శనివారం దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

కల్యాణం..

మోపాల్ : మండలంలోని బోర్గాం గ్రామంలో శ్రీ బ్రహ్మంగారి మందిరంలో మహాశివరాత్రి సందర్భంగా స్వామివారి కల్యాణ వైభోగం ఘనంగా నిర్వహించారు. కొన్నేండ్ల నుంచి విశ్వబ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో గ్రామపెద్దలు, ప్రజల సహకారంతో ఈ వేడుకలు నిర్వహిస్తున్నారు. కార్యక్రమంలో గ్రామ పెద్దలు రమేష్‌రెడ్డి, రాజశేఖర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు. అలాగే మోపాల్ మండలంలోని తానకుర్దు గ్రామంలో కూడా శివరాత్రి వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. వేకువ జామున నుంచి ప్రజలు పెద్ద మొత్తంలో చేరుకొని ఆలయంలో అభిషేకం చేశారు. కార్యక్రమంలో కుచంపల్లి బుజెందరరెడ్డి, అనంత రెడ్డి, మహేందర్, గ్రామపెద్దలు పాల్గొన్నారు.

కమ్మర్‌పల్లి : మండలంలోని అన్ని శైవక్షేత్రాల్లో మహా శివరాత్రి ఉత్సవాలు ఘనంగా జరిగాయి. దక్షణ కాశీగా పేరుగాంచిన ఉప్లూర్‌లోని శ్రీ బాల రాజేశ్వరస్వామీ ఆలయంలో మహా శివరాత్రి జాగరణ ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. తెల్లవారు జమునుండే భక్తులు బాల రాజేశుడిని దర్శించుకొన్నారు. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు కొడెలు సమర్పించుకున్నారు. పుట్టు వెంట్రుకలు, బెల్లంతో తులాభారం వేసి మొక్కులు చెల్లించుకున్నారు. స్థానిక గ్రామాభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో భక్తులకు అవసరమైన ఏర్పాట్లు చేశారు. సుమారు 60వేలకు పైగా మంది భక్తులు జాతర ఉత్సవాల్లో పాల్గొని స్వామి వారి దర్శణం చేసుకున్నారు. అదేవిధంగా మండలంలోని చౌట్‌పల్లిలోని శ్రీ పార్థివ కోటి లింగేశ్వర స్వామీ ఆలయంలో శివరాత్రి ఉత్సవాలు నిర్వహించారు. అనంతరం శివపార్వతుల కళ్యాణం కన్నుల పండుగగా నిర్వహించారు. మండల కేంద్రంలోని గోల్లపేట శివాలయంలో, అమీర్‌నగర్‌లోని శివగుట్ట ఆలయంలో శివరాత్రి ఉత్సవాలు ఘనంగా జరిగాయి. కమ్మర్‌పల్లి, అమీర్‌నగర్ గ్రామాల్లోని శివాలయాల్లో ఆదివారం అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నట్టు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు.

కందకుర్తి గోదావరి త్రివేణి సంగమంలో భక్తులతో కిటకిట..

రెంజల్ : మండలంలోని కందకుర్తి గోదావరి త్రివేణి సంగమంలో మహాశివరాత్రి పురస్కరించుకొని భక్తుల అత్యధిక సంఖ్యలో పాల్గొన్నారు. కందకుర్తి గోదావరి లోనున్న రాతి శివాలయంలో ప్రత్యేక పూజలు చేశారు.

ఎడపల్లి : మండలంలోని వడ్డేపల్లి, తానాకలన్, ఎడపల్లి మండల కేంద్రంలో గల శివాలయంలో మహాశివరాత్రి పండగను పురస్కరించుకుని భక్తులు అధిక సంఖ్యలో ఆలయాలకు చేరుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. తానాకలాన్‌లో సర్పంచ్ పాల్ల భాస్కర్‌రెడ్డి గ్రామపెద్దలు శివాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.



బోధన్ పురాతన ఏకచక్రేశ్వర ఆలయంలో దర్శనం కోసం బారులు

ఆర్మూర్ : పట్టణంతో పాటు వివిధ గ్రామాలలో మహా శివరాత్రి ఉత్సవాలు ఘనంగా జరుపుకున్నారు. పట్టణంలోని ఎంతో ప్రఖ్యాత గాంచిన నవనాథ సిద్దుల గుట్టపై, మండలంలోని చేపూర్ రాజరాజేశ్వర స్వామి దేవాల యంలో, పెర్కిట్ శివ పంచాయతన ఆలయంలోనూ గోవింద్‌పేట్, మచ్చర్ల, దేగాం, ఆలూర్, అంకాపూర్ తదితర గ్రామాలలో ఉదయం నుంచి భక్తులతో శివాలయాలు సందడిగా మారాయి.

నవనాథ సిద్దుల గుట్ట యందు..

నవనాథ సిద్దుల గుట్ట యందు బీఆర్ఎస్ నియోజకవర్గ ఇన్చార్జ్ ఆశన్నగారి రాజేశ్వర్‌రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. మున్సిపల్ చైర్‌పర్సన్ దంపతులు పండిత్ వినీత పవన్ దంపతులు, వారి కుటుంబ సభ్యులు సైతం శివాలయంలో జరిగిన ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. ఆలయ కమిటీ చైర్మన్ ఏనుగు చంద్రశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలుగకుండా ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు అయ్యప్ప శ్రీనివాస్, గంగాకిషన్, పీసీ గంగారెడ్డి, సుమన్, తలారి మీనా చందు, లక్ష్మణ్, మల్లయ్య, నూతుల చిన్నారెడ్డి, బొండ్ల ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

డిచ్‌పల్లి : తెలంగాణ రాష్ట్ర ప్రత్యేక పోలీస్ 7వ బెటాలియన్ డిచ్‌పల్లి ఆవరణలోని బొమ్మల గుండు శ్రీ విఘ్నేశ్వర శివరామాంజనేయ స్వామి ఆలయం, డిచ్‌పల్లి, ఇందల్‌వాయి మండల కేంద్రాలతో పాటు ఆయా గ్రామాలలో మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని కమాండెంట్ దంపతులు యస్.వి.పర్వత వర్ధిని సత్య శ్రీనివాస్‌రావు, ఆయా ఆలయ కమిటీల ఆధ్వర్యంలో ఉదయం అభిషేకం, ప్రత్యేక పూజలు నిర్వహించారు. అదే విధంగా సాయంత్రం శివ-పార్వతుల కళ్యాణం, రుద్రాభిషేకంను ఘనంగా నిర్వహించారు. ఆయా గ్రామాలకు చెందిన సర్పంచ్లు, ఎంపీటీసీలు, ప్రజాప్రతినిధులు, అలయ కమిటీలు, ఆర్ఐలు పి.వెంకటేశ్వర్లు, బి.అనిల్ కుమార్, యం.నరేష్, సి.సురేష్, ఆర్.యస్.ఐ లు, సిబ్బంది, ప్రజలు, గ్రామ అభివృద్ధి కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

మాక్లూర్ : మండల కేంద్రంలోని మల్లన్న ఆలయంలో మహాశివరాత్రి సందర్భంగా శివ లింగానికి యాదవ సంఘం ఆధ్వర్యంలో అభిషేకం నిర్వహించారు. మాక్లూర్ గ్రామ కమిటీ ఆధ్వర్యంలో బ్రహ్మంగారి ఆలయం వద్ద యజ్ఞం చేశారు. కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ అశోక్ కుమార్, గ్రామ కమిటీ అధ్యక్షులు ప్రసాద్‌గౌడ్, మల్లన్న ఆలయంలో గుర్క మహేష్, మహేందర్ తదితరులు పాల్గొన్నారు.



మల్లారంలో..



కంఠేశ్వర్ : దర్శనం కోసం క్యూ..



ఆర్మూర్ పట్టణంలో..

లొంక జాతరలో రూరల్ ఎమ్మెల్యే..

సిరికొండ : మండల కేంద్రానికి 6 కిలోమీటర్ల దూరం దట్టమైన అటవీ ప్రాంతంలో వెలసిన లొంక రామలింగేశ్వర ఆలయ జాతర మహోత్సవానికి రూరల్ ఎమ్మెల్యే, టీఎస్ ఆర్టీసీ చెర్మెన్ బాజిరెడ్డి గోవర్ధన్ కుటుంబ సమేతంగా వచ్చారు. ముందుగా ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అనంతరం శివకల్యాణంలో పాల్గొన్నారు. అనంతరం మూల విరాట్టు వద్ద అభిషేకాలు నిర్వహించారు. ఆలయ అభివృద్ధి కమిటీ అన్నసత్రం షెడ్డు నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని అడగడంతో 5 లక్షల నిధులు మంజూరు చేయిస్తానని హామీ ఇచ్చారు. వీరివెంట జడ్పీటీసీ జగన్ మోహన్, అజయ్ కుమార్, ఆలయ కమిటీ సభ్యులు బడాల సంతోష్, గంగాధర్, భూపతి రాజు, ఎంపిపి సంగీత రాజేందర్, సర్పంచ్ లు రాజారెడ్డి, రమేష్, తిరుపతి, రైతు సమన్వయ కమిటి మండల అధ్యక్షుడు తిరుమల, నర్సారెడ్డి, నారబోయిన శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



సిరికొండ : లొంక రామలింగేశ్వర ఆలయంలో..



నిజామాబాద్ రూరల్: లింగేశ్వర ఆశ్రమంలో జడ్పీ చైర్మన్ పూజలు



కంఠేశ్వర్ : పూజలో పాల్గొన్న సుడా చైర్మెన్ దంపతులు

రోటరీ క్లబ్ ఆఫ్ ఆధ్వర్యంలో ప్రసాదం వితరణ



నవతెలంగాణ-కంఠేశ్వర్

జిల్లా ప్రజలందరికీ రోటరీ క్లబ్ నిజామాబాద్ ఆధ్వర్యంలో మహాశివరాత్రి శుభాకాంక్షలు శనివారం తెలియజేశారు. శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని స్థానిక శంభుని గుడి వద్ద భక్తులకు సాబుదాన ప్రసాద వితరణ కార్యక్రమం క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించినట్టు అధ్యక్షులు సతీష్ షాహ తెలిపారు. కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి డాక్టర్ విశాల్ ఆకుల, కోశాధికారి డాక్టర్ హరిష్ స్వామి, సభ్యులు వి.శ్రీనివాసరావు, ఆకుల అశోక్, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

భాగ్యరెడ్డి వర్మ 'భాగ్యోదయం'తో జ్ఞానోదయం కావాలి

నవతెలంగాణ-డిచ్‌పల్లి

పదవ తరగతి పాఠ్యంశం భాగ్యోదయం పాఠం సమాజానికి జ్ఞానోదయం కలిగించాలని మల్లికార్జున్ మాస్టర్ అన్నారు. స్వేచ్ఛ జేఏసీ ఆధ్వర్యంలో తెలంగాణ యూనివర్సిటీ ఆర్ట్స్ కాలేజ్ వద్ద భాగ్యరెడ్డి వర్మ 84వ వర్ధంతి నిర్వహించి, భాగ్యోదయం పాఠం బహిరంగ బోధన చేసారు.



మాట్లాడుతున్న ఉపాధ్యాయుడు మల్లికార్జున్

ఈ సందర్భంగా కోటగిరి మల్లికార్జున్ మాస్టర్ పాఠం బోధించారు. ఆయన మాట్లాడుతూ.. భాగ్యరెడ్డి వర్మ చదువు ద్వారానే అసమానతలు పోగొట్టగలమని నమ్మి, అందుకు కృషి చేశాడని అన్నారు. మూఢ నమ్మకాలకు వ్యతిరేకించాడని తెలిపారు. ప్రస్తుతం సమాజంలో మనువాద భావజాలన్ని పెంచుతూ, ప్రశ్నించిన వాళ్ళ గొంతు నొక్కే ప్రయత్నం చేస్తున్నారని అన్నారు. అలా ప్రశ్నించిన తనపై మతోన్మాద మూకలు దాడికి పాల్పడ్డాయాని తెలిపారు. అసమానతలను పెంచి పోషించే భావజాలన్ని వ్యతిరేకిస్తూ, సమాజానికి చైతన్యం కలిగించే భావజాలన్ని పెంచాలని పిలుపునిచ్చారు. అందుకు భాగ్యరెడ్డి వర్మ లాంటివాళ్ళను ఆదర్శంగా తీసుకోవాలని కోరారు. పాఠం బోధన అనంతరం విద్యార్థుల సందేహాలను నివృత్తి చేశారు. పాఠంపై చర్చ చాలా ఉత్సాహంగా జరిగింది. విద్యార్థులు చైతన్య యుతంగా పాల్గొన్నారు. కార్యక్రమానికి డాక్టర్ రవీంద్రనాథ్ సూరి అధ్యక్షత వహించారు. కార్యక్రమంలో స్వేచ్ఛ జేఏసీ భాగస్వామ్య సంఘాల బాధ్యులు డా.పిట్ల సరిత, తెలంగాణ యూనివర్సిటీ అసిస్టెంట్ ప్రొఫెసర్ (సి), సైన్స్ ప్రచార వేదిక గంగాకిషన్, పీడబ్ల్యూ జిల్లా అధ్యక్షులు ఆకుల అరుణ, టీవీవీ యాట ప్రతాప్, సురేష్ కావల్ల, పీడీఎస్‌యూ జిల్లా అధ్యక్షులు ఆర్.గౌతమ్‌కుమార్, యూనివర్సిటీ అధ్యక్షులు సంతోష్, ఐఎఫ్‌టీయూ జిల్లా నాయకులు ఎల్.బి.రవికుమార్, ఏఎస్ఏ నిఖిల్, ఎస్ఎఫ్ఐ ప్రసాద్, విద్యార్థులు నరేష్, అక్షయ, శివసాయి, యువ తదితరులు పాల్గొన్నారు.

అంకాపూర్ శివాలయంలో కళా ఉత్సవ్

నవతెలంగాణ-ఆర్మూర్

మండలంలోని అంకాపూర్ గ్రామ శివాలయంలో శనివారం సాయంత్రం కళా ఉత్సవం కార్యక్రమాన్ని నిర్వహించారు. నైన్ స్టార్ గ్రూప్ ఆఫ్ కంపెనీస్ చైర్మన్ పైడి రాకేష్‌రెడ్డి సహకారంతో ఈ కార్యక్రమం నిర్వహించినట్టు వీడీసీ ప్రతినిధులు తెలిపారు. జాగరణ కార్యక్రమంలో భాగంగా కోకిల ఈవెంట్స్ నాగరాజు ఆటపాటలతో అందరిని అలరింపచేశాడు. కార్యక్రమంలో స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పైడి రాకేష్‌రెడ్డి సేవ కార్యక్రమాలకు స్థానికులు కృతజ్ఞతలు తెలిపారు.

పిల్లలను సెల్‌ఫోన్లకు దూరంగా ఉంచాలి

- మండల విద్యాధికారి రాజాగంగారాం



డ్యాన్సులతో అలరిస్తున్న చిన్నారులు

నవతెలంగాణ-ఆర్మూర్

తల్లిదండ్రులు తమ పిల్లలను సెల్‌ఫోన్‌కు దూరంగా ఉంచాలని మండల విద్యాధికారి రాజాగంగారాం అన్నారు. పట్టణంలోని లోటస్ స్మార్ట్ స్కూల్ వార్షికోత్సవాన్ని శుక్రవారం రాత్రి పెర్కిట్‌లోని ఎం.ఆర్.గార్డెన్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు చేసిన డాన్స్‌లు, కరాటే షోలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో ముఖ్య అతిథిగా విచ్చేసిన మండల విద్యాధికారి మాట్లాడుతూ.. పిల్లలు మొబైల్ ఫోన్‌తో ఏం చేస్తున్నారో అనుక్షణం గమనించాలని సూచించారు. తమ పిల్లల సమీకృత అభివృద్ధికి పాటుపడాలని తెలిపారు. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ అంబికా పవార్, డైరెక్టర్లు ప్రవీణ్ పవార్, గోపి కృష్ణ, వైస్ ప్రిన్సిపాల్ గడ్డం పల్లవిరెడ్డి, ఉపాధ్యాయ బృందం, విద్యార్థుల తల్లితండ్రులు తదితరులు పాల్గొన్నారు.

షాదీ ముబారక్ చెక్కులు పంపిణీ



చెక్కులు పంపిణీ చేస్తున్న సర్పంచ్

నవతెలంగాణ-రెంజల్

మండలంలోని కందకుర్తి గ్రామపంచాయతీ కార్యాలయం ఆవరణలో సర్పంచ్ మీర్జా కలీం బేగ్ షాదీ ముబారక్ చెక్కులను పంపిణీ చేశారు. గ్రామంలో 19 మందికి ఈ చెక్కులను అందజేసినట్టు ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎంపీటీసీ అసాద్ బేగ్, నీల సింగిల్ విండో చైర్మన్ ఇమామ్ బేగ్, టీఆర్ఎస్ గ్రామ కమిటీ అధ్యక్షులు మోసిన్ బేగ్, టీఆర్ఎస్ నాయకులు గౌసుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

అలాగే మండలంలోని దూపల్లి గ్రామంలో సర్పంచ్ శనిగరం సాయిరెడ్డి షాదీ ముబారక్ చెక్కును అందజేశారు. కార్యక్రమంలో ఎంపీటీసీ మొగులాబాయి, మాజీ సర్పంచ్ గఫార్, వీఆర్ఏలు పాల్గొన్నారు.

బాధితుడికి పరామర్శ



బాధితుడిని పరామర్శిస్తున్న సునీల్‌రెడ్డి

నవతెలంగాణ-కమ్మర్‌పల్లి

మండలంలోని కోనాస ముందర్ గ్రామానికి చెందిన ముత్యంను ఆరెంజ్ ట్రావెల్స్ అధినేత ముత్యాల సునీల్‌కుమార్ శనివారం పరామర్శించారు. గత కొద్ది కాలంగా ముత్యం వెన్ను పూస సంబంధిత వ్యాధితో బాధపడుతున్నారు. ప్రస్తుతం చికిత్స కోసం ఆర్మూర్ సిరి హాస్పిటల్‌లో చేరి వైద్యం చేయించుకుంటున్నారు. ఈ విషయాన్ని తెలుసుకున్న ముత్యాల సునీల్ కుమార్ సిరి ఆసుపత్రికి వెళ్లి ముత్యంను పరామర్శించి, ధైర్యాన్ని కల్పించారు. వైద్యులతో మాట్లాడి ముత్యం ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట సునీల్ సేన సభ్యులు పాలేపు నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

ఆవిర్భావ దినోత్సవ సభలను విజయవంతం చేయండి

- సబ్ డివిజన్ కార్యదర్శి సారా సురేష్



మాట్లాడుతున్న సారా సురేష్

నవతెలంగాణ-కమ్మర్‌పల్లి

ఈనెల 22వ తేదీన సీపీఐ(ఎంఎల్) ప్రజాపంథా పార్టీ ఆవిర్భావ దినోత్సవ సభలను విజయవంతం చేయాలని కమ్మర్‌పల్లి సబ్ డివిజన్ కార్యదర్శి సారా సురేష్ కోరారు. శనివారం మండల కేంద్రంలోని సీపీఐ(ఎంఎల్) ప్రజాపంథా పార్టీ కార్యాలయంలో సబ్ డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈనెల 22న ఆయా మండల కేంద్రాల్లో పార్టీ కార్యాలయాల వద్ద సీపీఐ(ఎంఎల్) ప్రజాపంథా పార్టీ ఆవిర్భావ వేడుకలను ఘనంగా నిర్వహించనున్నట్టు తెలిపారు. వేడుకలకు పీడీఎస్‌యూ-పీవైఎల్-పీఓడబ్ల్యూ, ప్రజాసంఘాల నాయకులు అధిక సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలన్నారు. సమావేశంలో సబ్ డివిజన్ నాయకులు జి.కిషన్, వి.సత్యక్క, అశోక్, సారారమేష్, తదితరులు పాల్గొన్నారు.

ఆర్టీఐ ఆక్టివిస్ట్ అసోసియేషన్ జిల్లా కన్వీనర్‌గా మహమ్మద్ రంజాన్ నియామకం

నవతెలంగాణ-డిచ్‌పల్లి

ఆర్టీఐ ఆక్టివిస్ట్ అసోసియేషన్ నిజామబాద్ జిల్లా కన్వీనర్‌గా మహమ్మద్ రంజాన్‌ను నియమించినట్టు సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు జి.ముత్తు శనివారం తెలిపారు. రంజాన్ స్వగ్రామం ఇందల్‌వాయి మండలంలోని సంస్థాన్ సిర్నపల్లి. కాగా ఆయనకు నియమిస్తున్నట్లు నియామకపత్రాన్ని అందజేశారు. ప్రజలందరూ కూడా సమాచార హక్కు చట్టం పట్ల అవగాహన పెంపొందించుకోవాలని, అదేవిధంగా ప్రతి ఒక్కరూ కావలసిన సమాచారాన్ని అధికారుల నుంచి తీసుకోవాలని సూచించారు.

ఉరేసుకొని వ్యక్తి ఆత్మహత్య

నవతెలంగాణ-భిక్కనూర్

ఉరి వేసుకుని వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న ఘటన మండలంలోని కాచాపూర్ గ్రామంలో శుక్రవారం రాత్రి చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం కాచాపూర్ గ్రామానికి వచ్చిన మహేష్ (32) భార్యకు 11 సంవత్సరాల క్రితం పక్షవాతం రావడంతో తల్లి గారి ఇంటి వద్దనే ఉంటుంది. అప్పటినుండి మహేష్ మతిస్థిమితం లేక, జీవితంపై విరక్తి చెంది శుక్రవారం రాత్రి ఇంట్లో ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. విషయం తెలుసుకున్న పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని శవాన్ని పోస్టుమార్టం నిమిత్తం కామారెడ్డి ఏరియా ఆసుపత్రికి తరలించి కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ ఆనంద్ గౌడ్ తెలిపారు. మృతుడికి భార్య, ఒక కూతురు ఉన్నారు.

భాగ్యరెడ్డి వర్మ కాంస్య విగ్రహాన్ని ట్యాంక్ బండ్‌పై ఏర్పాటు చేయాలి

- ఆల్ మాల స్టూడెంట్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు అంగరి ప్రదీప్



నివాళులర్పిస్తున్న పలువురు

నవతెలంగాణ-నిజామాబాద్‌సిటీ

తెలంగాణ వైతాళికులు, ఆది హిందు ఉద్యమ పితామహుడు మాదరి భాగ్యరెడ్డి వర్మ విగ్రహాన్ని హైదరాబాద్‌లోని ట్యాంక్‌బండ్‌పై నెలకొల్పాలని, ఒక ప్రఖ్యాత ప్రభుత్వ సంస్థకు తనపేరు పెట్టి గౌరవించాలని ఆల్ మాల స్టూడెంట్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు అంగరి ప్రదీప్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం నిజామాబాద్ నగరంలోని ఆర్‌అండ్‌బీ అతిథి గృహంలో భాగ్యరెడ్డి వర్మ 84వ వర్ధంతిని పురస్కరించుకుని వారి చిత్రపటానికి ఘనంగా నివాళులు అర్పించారని సీనియర్ దళిత నాయకులు నాయుడు రాజ్ తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ.. భాగ్యరెడ్డి వర్మ మోహన్‌దాస్ గాంధీ, డాక్టర్ అంబేద్కర్‌ల కన్నా ముందుగానే అస్పృశ్యత, అంటరానితనంపై హైదరాబాద్ రాష్ట్ర కేంద్రంగా ఉద్యమించిన గొప్ప నేత అన్నారు. నిజామాబాద్ జిల్లా మాల మహానాడు జిల్లా అధ్యక్షులు చిట్టెటి మోహన్ రావు, సమతా లాయర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు గోర్కంటి లింగన్న, సీనియర్ దళిత నాయకులు నాయుడు రాజు, అబ్బీ ప్రగతి, తర్ల లక్ష్మణ్ పాల్గొని జగన్‌మిత్ర మండలి, మన్నేసంగం, ఆదిహిందు సోషల్ సర్వీస్ లీగ్ ద్వారా భాగ్యరెడ్డి వర్మ నడిపిన ఉద్యమాలను గుర్తుచేశారు. భాగ్యరెడ్డి వర్మ పోరాటాలను, ఆశయాలను ప్రజల్లోకి తీసుకెళ్తామని ప్రతిజ్ఞ చేశారని సీనియర్ దళిత నాయకులు నాయుడు రాజు తెలిపారు.

అన్న ప్రసాద వితరణ

నవతెలంగాణ-కంఠేశ్వర్

లయన్ సహారా ఆధ్వర్యంలో వృద్ధులు, మానసిక వికలాంగుల ఆశ్రమం నిర్మల్ భవన్ శాస్త్రినగర్‌లో అన్న ప్రసాద వితరణ కార్యక్రమం శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆసాని రవీందర్ కీర్తిశేషులు ఆసాని సులక్షణ జ్ఞాపకార్థంగా కార్యక్రమం నిర్వహించారు. కార్యదర్శి ఉదయ సూర్య భగవాన్ మాట్లాడుతూ.. లయన్ సభ్యులు సేవా కార్యక్రమాల్లో ముందుంటారని ఈ సందర్భంగా గుర్తు చేశారు. అలాగే ఈ సంవత్సరం అన్న ప్రసాద కార్యక్రమాల ద్వారా 1400 మంది నిరుపేదలకు ఉపయోగపడేలా నిత్యావసర సరుకులు వస్త్రాల పంపిణీ చేసినట్టు తెలిపారు. కార్యక్రమంలో అధ్యక్షులు లయన్ ప్రవీణ్, కోశాధికారి ధనుంజయరెడ్డి, సభ్యులు వివేక్, నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

పాదయాత్రదారులకు అల్పహారం



నవతెలంగాణ-మద్నూర్

మహాశివరాత్రి పురస్కరించుకొని మహారాష్ట్రలోని కందార్ తాలూకా నుండి పరమేశ్వర్ మహారాజ్ ఆధ్వర్యంలో తెలంగాణలోని బిచ్కుంద అప్ప గారి మఠానికి పాదయాత్రగా వందల సంఖ్యలో సందర్శకులు శనివారం పాదయాత్రగా వెళ్తుండగా.. మండలంలోని మేనూర్‌లో వై గోవింద్.. వారికి షాప్దాన, ఖర్జురపండ్లు, ఇతరాత్ర పండ్లను అల్పాహారంగా అందజేశారు. టెంట్ ఏర్పాటు చేసి ప్రతిఒక్కరికీ ఫలహారాలు అందజేశారు. కార్యక్రమంలో సర్పంచ్ విట్టల్ గురుజీ, ఎంపీటీసీ మందాకిని శ్రీనివాస్ గౌడ్, ఉపసర్పంచ్ మోహన్, మాజీ సర్పంచ్ రాము, మండల కో ఆప్షన్ నెంబర్ నిజాముద్దీన్, సొసైటీ డైరెక్టర్ విజయ్, మేనూరు గ్రామ పెద్దలు అంజనప్ప, గ్రామస్తులు మహిళలు పాదయాత్ర భక్తులు ఇటుక బట్టి కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

యెండల ప్రదీప్‌కు సన్మానం



ప్రదీప్‌ను సన్మానిస్తున్న పలువురు

నవతెలంగాణ-డిచ్‌పల్లి

నిజామాబాద్ అసిస్టెంట్ ప్రభుత్వ ప్లీడర్‌గా నియామకమైన యెండల ప్రదీప్‌ను తెలంగాణ రాష్ట్ర మాజీ తొలి ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ పిడమర్తి రవి ఘనంగా సన్మానించారు. అలాగే బీఆర్ఎస్వీ రాష్ట్ర ఉపాధ్యక్షులు కోతి విజయ్ అంబేద్కర్ పుస్తకాన్ని బహుమతిగా ఇచ్చి సత్కరించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్వీ విద్యార్థి నాయకులు వేల్పుకొండ వెంకటేష్, ఎంఎస్ఎఫ్ వర్కింగ్ ప్రెసిడెంట్ వరిగడ్డి చందు, ఏఐఎస్ఎఫ్ ఓయూ అధ్యక్షులు క్రాంతి, ఓయూ జేఏసీ నాయకులు రామకృష్ణ, వంశీ, కార్తీక్, కృష్ణ ప్రవీణ్, సురేష్, వడ్డేమాన్ యోగి తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో ఒకరికి తీవ్ర గాయాలు

నవతెలంగాణ-ఆర్మూర్

పట్టణంలోని నవనాథ సిద్దుల గుట్ట వెనక జాతీయ రహదారి 63పై శనివారం సాయంత్రం బైకు అదుపుతప్పి ఒక వ్యక్తి తీవ్ర గాయాల పాలయ్యాడు. స్థానికులు 108కు సమాచారం అందించగా సిబ్బంది అక్కడికి చేరుకుని జిల్లా ఆసుపత్రికి తరలించారు. తీవ్రంగా గాయపడిన వ్యక్తి జిల్లా కేంద్రంలోని వినాయకనగర్‌కు చెందిన వారిగా గుర్తించారు.

పట్టణంలో పలువురిపై కుక్కల దాడి

నవతెలంగాణ-ఆర్మూర్

పట్టణంలోని వివిధ కాలనీలలో శనివారం కుక్కలు పలువురిపై దాడి చేసి గాయపరిచాయి. వీరిని చికిత్స కోసం పట్టణ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. కుక్కల కట్టడికి సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

దళితబంధుకు 'తుప్పు'

- ఉద్యోగాలివ్వమంటే డ్రైవింగ్‌రాకున్నా ట్రాక్టర్‌లు ఇచ్చారు
- దళిత ఎమ్మెల్యే నియోజకవర్గంపై పాలకులకు చిన్నచూపు
- రోడ్లపై అడుగుకో గుంత
- బహుజన రాజ్యాధికార యాత్రలో ఆర్ . యస్ ప్రవీణ్ కుమార్



మాట్లాడుతున్న ఆర్.ఎస్.ప్రవీణ్‌కుమార్



చిన్నారులతో ప్రవీణ్‌కుమార్

నవతెలంగాణ-పిట్లం

రాష్ట్ర ప్రభుత్వం బహుజన పిల్లలకు ఉద్యోగాలు ఇవ్వకుండా దళితబంధు పథకం పేరుతో వారికి గుదిబండగా మార్చారని బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షులు ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ అన్నారు. డ్రైవింగ్‌రాని వారికి ట్రాక్టర్‌లు ఇవ్వడంతో అవి ఇంటి నిలిపి ఉంచడంతో తుప్పు పడుతున్నాయని అన్నారు. ఆయన చేపట్టిన బహుజన రాజ్యాధికార యాత్ర శనివారం పిట్లం మండలంలోని పోతిరెడ్డిపల్లి , తిమ్మానగర్ , మార్దండ, కంబాపూర్, గోధమే గావ్ గ్రామాలలో పర్యటించారు. ఈ సందర్భంగా తిమ్మానగర్ గ్రామంలో ఆయన మాట్లాడుతూ దళితబంధు పథకంలో ట్రాక్టర్లు , హార్వెస్టర్లు , తదితర మిషన్లు అందజేసినప్పటికీ ఉన్నత వర్గాలకు చెందిన షో రూమ్ వారే బాగుపడ్డారని ఏ ఒక్క దళితుడు బాగుపడలేదని అన్నారు. దళితులు ఇళ్ల ముందే ట్రాక్టర్లు , హార్వెస్టర్లు పెట్టుకోవడం వల్ల అవి తుప్పు పడుతున్నాయన్నారు. చదువుకున్న తమ పిల్లలకు ఉద్యోగాలు ఇవ్వమంటే గుదిబండల నిచ్చారని నిజాంసాగర్ మండల మాగి గ్రామ దళితులు తమ ఆవేదన వెలిబుచ్చారని అన్నారు. బహుజనుల రాజ్యాధికార కోసం పనిచేసే పార్టీ లేదని దోచుకునే పార్టీలే నన్నారు. ఓట్లు వేయించుకొని పిల్లలతో జెండాలు మోయించి వాళ్ల ఎజెండాలకు రూపకల్పన చేసుకున్నవేనని విమర్శించారు. 1984లో కాన్సిరాం కాశ్మీర్ నుండి కన్యాకుమారి వరకు 30 సంవత్సరాలు తిరిగి బీఎస్పీ పార్టీ పెట్టి ఉత్తర ప్రదేశ్‌లో ఒక సాధారణ మహిళలకు నాలుగు పర్యాయాలు ముఖ్య మంత్రిగా పట్టం కట్టారన్నారు. తిమ్మానగర్ గ్రామంలో రేకుల షెడ్లలో నివసిస్తున్నామని, రోడ్లు , ఎస్సీ, బీసీ కాలనీలలో మురుగునీటి కాలువలు, వృద్ధులకు పెన్షన్లు , ప్రభుత్వ పథకాలు అందడం లేదని మహిళలు వాపోయారని అన్నారు. ఎస్సీ రిజర్వుడైన నియోజకవర్గంలో హన్మంత్ సిందే 3 సార్లు , గంగారాం 4 సార్లు , అరుణ తార ఒక పర్యాయము అధికారంలో కొనసాగినప్పటికీ నియోజకవర్గ అభివృద్ధి శూన్యం అని అన్నారు. తాను గురుకుల పాఠశాల సెక్రెటరీగా విధులు నిర్వహించిన సమయములో బిచ్కుంద , ఏకులరా , పెద్ద కొడప్‌గల్ మండలాలలో గురుకుల పాఠశాలలను పెట్టి లక్షలాది మంది విద్యార్థులను ప్రయోజకులుగా చేశానన్నారు. ప్రభుత్వము విద్య, ఉద్యోగ రంగాలపై ఖర్చు పెట్టకుండా పథకాల పేరిట ప్రజలను మోసం చేస్తుందని ఆయన విమర్శించారు. బహుజన రాజ్యాధికారం కోసం బహుజనులందరూ ఏకతాటిపై వచ్చి ఏనుగు గుర్తుకు ఓటు వేసి బహుజన సమాజ్ పార్టీని అధికారంలోకి తేవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో బిఎస్‌పి పార్టీ రాష్ట్ర, జిల్లా , నియోజక , మండల నాయకులు , కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

మద్దికుంటలో వైభవంగా శివరాత్రి వేడుకలు

- పాల్గొన్న కలెక్టర్ జితేశ్ విపాటిల్, మాజీ మంత్రి షబ్బీర్, పలువురు ప్రజాప్రతినిధులు



రథం లాగుతున్న ప్రజలు

కలెక్టర్ దంపతులు పూజలు

దర్శనం కోసం భక్తుల క్యూ..

నవతెలంగాణ-రామారెడ్డి

మండలంలోని మద్దికుంట శివాలయంలో శివరాత్రి వేడుకలు వైభవంగా నిర్వహిస్తున్నారు. మద్దికుంట శ్రీ స్వయబు బుగ్గ రామలింగేశ్వర స్వామి ఆలయంలో జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్, మాజీ ప్రతిపక్ష నేత మహమ్మద్ షబ్బీర్ అలీ, ఆలయ ధర్మకర్త లోయపల్లి నర్సింగరావు, స్థానిక ఎంపీపీ దశరథ్ రెడ్డి, జడ్పిటిసి నా రెడ్డి మోహన్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే రవీందర్ రెడ్డి, బిజెపి కామారెడ్డి నియోజకవర్గ ఇన్చార్జి కాట్పల్లి రమణారెడ్డి, ఎల్లారెడ్డి కాంగ్రెస్ ఇంచార్జ్ సుభాష్ రెడ్డి దర్శించుకున్నారు. వీరికి ఆలయ పూజారులు పూర్ణకుంభంతో స్వాగతం పలుకగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, స్వామి వారి కల్యాణోత్సవం లో పాల్గొన్నారు. స్వామి వారి కల్యాణోత్సవం కన్నుల విందుగా నిర్వహించారు. ఆలయ ప్రాంగణంలో సందర్శకులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇతర జిల్లాలతో పాటు, ఆయా రాష్ట్రాల నుండి వచ్చిన భక్తులు, దర్శనం కోసం బారులు తీరారు. స్వామివారి రథోత్సవం శివ స్వాములు, గ్రామస్తులు శివనామస్మరణతో అంగరంగ వైభవంగా నిర్వహించారు. సాయంత్రం జాగారం చేసే భక్తుల కోసం ఆలయ ప్రాంగణంలో సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించారు. ఆలయ పునర్ నిర్మాణం చేపట్టనున్నందున ఎంపీ బీబీ పాటిల్ రూ. 20 లక్షలు, మాచారెడ్డి ఎంపీపీ లోయపల్లి నర్సింగరావు రూ 11,11,111, స్థానిక ఎమ్మెల్యే గంప గోవర్ధన్ రూ, 5 లక్షల 16, ఎల్లారెడ్డి నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్చార్జి వడ్డేపల్లి సుభాష్ రెడ్డి 600 సిమెంట్ బ్యాగులు, మాజీ మంత్రి షబ్బీర్ అలీ పునర్ నిర్మాణంలో చివరి వరకు తనతో పాటు మిత్రుల సహకారం ఉంటుందని తెలిపారు.

సిద్దిపేటకు చెందిన బాపురెడ్డి స్వామి వారి కల్యాణోత్సవానికి ఆరు తులాల బంగారు ఆభరణాలను సమర్పించుకున్నారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా డీఎస్పీ సురేష్, సీఐ శ్రీనివాస్, ఎస్సై అనిల్ భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. దాదాపు రెండు లక్షల మంది భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ గోజారి లచ్చిరెడ్డి, సర్పంచ్ బొమ్మిడి రామ్ రెడ్డి, ఎంపీటీసీ రాజేందర్, ఉప సర్పంచ్ నరేందర్, వీడిసి గజ్జల శంకర్, ఆలయ పూజారులు ప్రభాకర్ స్వామి, గణేష్ స్వామి, ఆయా గ్రామాల ప్రజా ప్రతినిధులు, రాజకీయ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

ఆలయం వద్ద ఎడ్లబండ్ల ప్రదర్శన



ఎడ్లబండ్ల ప్రదర్శన చేపడుతున్న దృశ్యం

నవతెలంగాణ-లింగంపేట్

మండలంలోని లింగంపల్లి గ్రామం సమీపంలోని మల్లారం హనుమాన్ ఆలయం చుట్టూ శివరాత్రి పర్వదిన పురస్కరించుకొని ఎడ్లబండ్ల ప్రదర్శన నిర్వహించినట్టు సర్పంచ్ బండి రాజయ్య తెలిపారు. ప్రతేడాదిలాగా మహాశివరాత్రి పర్వదినాన లింగంపల్లి గ్రామంలోని అదేవిధంగా సమీపంలోని తాండ గిరిజనులు పెద్ద బండ్లను అలంకరించి మల్లారం హనుమాన్ ఆలయం చుట్టూ ఐదు సార్లు ప్రదర్శన నిర్వహించారు. అనంతరం టెంకాయలు కొట్టి మొక్కులు తీర్చుకున్నారు. ఉపవాస దీక్షలు ఉన్నవారు మొక్కలు తీర్చుకున్నారు. రాత్రి భజన కార్యక్రమం నిర్వహించారు. నేడు(ఆదివారం) ఉదయం 11 గంటలకు అన్నదానం, మధ్యాహ్నం 2 గంటలకు కుస్తీ పోటీలు నిర్వహించనున్నట్టు తెలిపారు.

అనారోగ్యంతో మౌలాన్ ఖేడ్ సర్పంచ్ మృతి



నవతెలంగాణ-ఎల్లారెడ్డి

మండలంలోని మౌలాన్ ఖేడ్ గ్రామ సర్పంచ్ గుట్ట మీది పోచవ్వ శుక్రవారం రాత్రి మృతిచెందారు. గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆమె మృతిచెందినట్టు ఆమె కొడుకు కాశీరాం తెలిపారు.

శైవక్షేత్రాల్లో పూజలు.. అభిషేకాలు



ఎల్లారెడ్డిలో..



గాంధారిలో..

నవతెలంగాణ-విలేకరుల బృందం

గాంధారి : మండల కేంద్రంలోని భోగేశ్వర ఆలయంతో పాటు మండలంలోని గుడిమేట్ గ్రామంలోని మహాదేవుని గుట్ట, పోతాంగల్ గ్రామంలోని బుగ్గరమేశ్వర ఆలయం, పెట్ సంగెం గ్రామంలో సంగమేశ్వర ఆలయాలకు సందర్శకులు పోటెత్తారు. శివరాత్రి పురస్కరించుకొని ప్రత్యేక పూజలు, అభిషేకాలు భజన కార్యక్రమలు నిర్వహించారు ఆలయంలో ఆలయ కమిటీ ఆధ్వర్యంలో భక్తులకు పండ్లు పంపిణీ చేశారు

పిట్లం : మండల కేంద్రంలోని రాజరాజేశ్వరి ఆలయంతో పాటు, తిమ్మానగర్ బసవేశ్వర ఆలయం, ఆయా గ్రామాల శివాలయులు సందర్శకుల తాకిడితో కిటకిటలాడాయి. ఉదయం నుండే ఆలయాలకు పెద్దఎత్తున తరలివచ్చి అర్చనలు, అభిషేకాలు నిర్వహించి ఉపవాస దీక్షలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు.

ఎల్లారెడ్డి : ఎల్లారెడ్డి పట్టణ కేంద్రంలో మహా శివరాత్రి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఉదయాన్నే పట్టణ కేంద్రంలోని నీల కంఠేశ్వర ఆలయంలో మహిళలు, చిన్నారులు ప్రత్యేక పూజలు నిర్వహించారు.



పెద్దకొడప్‌గల్‌లో..

లింగంపేట్ : మండలంలోని అయ్యపల్లి గ్రామ సమీపంలోని ప్రభు స్వామి ఆలయం శెట్టిపల్లి గ్రామ సమీపంలోని మల్లికార్జున ఆలయం బానాపూర్ గ్రామంలోని రామాలయం కోమటిపల్లి గ్రామంలోని శివాలయం లింగంపేట మండల కేంద్రంలో నగరేశ్వర ఆలయం పోల్కంపేట గ్రామంలో హరిహర గోపాల స్వామి ఆలయం మోతే గ్రామంలోని రామాలయం శెట్టిపల్లి సంగారెడ్డి గ్రామంలోని శివాలయం కోమటిపల్లి గ్రామ సమీపంలోని అల్లూరు అమ్మాలయం లింగంపేట మండల కేంద్రంలోని సాయిబాబా ఆలయం మేంగారం గ్రామంలోని శివాలయం బోనాల గ్రామంలోని శివాలయాలు సందర్శకుల తాకిడితో కిటకిటలాడాయి.

సదాశివనగర్ : మండలంలోని మల్లన్న గుట్ట పై ఉన్న మల్లి ఖార్జున స్వామి ఆలయం, అడ్లూర్ ఎల్లారెడ్డి లోని శివాలయలలో, మండల కేంద్రంలో ని శివాలయాలు సందర్శకుల తాకిడితో కిక్కిరిసాయి. పలు ఆలయాల్లో రాత్రి పూట జాగరణ నిర్వహించారు.

తాడ్వాయి : మండలంలోని సంతాయిపేట శ్రీ భీమేశ్వరాలయంలో ఉదయం నుంచే భక్తుల సందడి నెలకొంది. వాగులో ప్రత్యేక స్నానాలు చేసి పూజలు నిర్వహించారు. కామారెడ్డి ఆర్టీసీ డిపో యాజమాన్యం సంతాయిపేట ఆలయం వరకు ప్రత్యేక బస్సులు నడిపింది. కృష్ణాజివాడి శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయంలో భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు.

పెద్దకొడప్‌గల్ : పెద్ద కొడపగల్ మండల కేంద్రంలోని పాపహరేశ్వర మందిరంలో భక్తుల తాకిడితో శివనామ స్మరణతో మార్మోగింది. కార్యక్రమంలో ఆలయ పురోహితుడు జోషి శ్రీపత్ పంతులు,ఎంపీపీ ప్రతాప్ రెడ్డి,శివ స్వాములు విట్టల్ గౌడ్,అశోక్ పటేల్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

దోమకొండ : దోమకొండ మండల కేంద్రంలోని శ్రీ శివరామ మందిరంలో శివపార్వతుల కల్యాణం నిర్వహించారు. కార్యక్రమంలో సర్పంచ్ అంజలి, ఆలయ అధ్యక్షులు రాజేందర్, ధర్మకర్తలు చెన్నం రవీందర్, నాయిని లింగారెడ్డి, మామిండ్ల చిన్న రాజనర్సు, పోసానిపల్లి నర్సింలు, తదితరులు పాల్గొన్నారు.